# గుంతలమయంగా పెద్దవాగు రోడ్డు

- ఇబ్బందుల్లో ప్రయాణికులు
- పట్టించుకోని అధికారులు



ముప్కాల్ శివారులో ఏర్పడిన గుంత



కొత్తపల్లి శివారులో పెద్దవాగు రోడ్డుపై ఏర్పడిన గుంత

**బాల్కొండ:** ముప్కాల్ మండలం నల్లూర్ జాతీయ రహదారి 44 నుంచి పెద్ద వాగు వరకు గల రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి అధ్వానంగా మారింది. దీంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ప్రధానంగా ముప్కాల్ మండల కేంద్ర శివారులో పెద్ద గుంత ఏర్పడింది. కొత్తపల్లి శివారులో అంతకంటే ఎక్కువ ప్రమాదంగా మారింది. వర్షం కురిస్తే రోడ్డు పూర్తిగా జలమయమవుతుంది. గుంతల్లో వర్షపు నీరు కుంటల్ల నిలుస్తుంది.

**నిధులు మంజూరైనా..**

పెద్ద వాగు రహదారి డబుల్ రోడ్డు కావడంతో ఆర్ అండ్‌బీ పరిధిలో ఉంది. ఈ రోడ్డు మరమ్మతుల కోసం గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు గత ప్రభుత్వం రూ.4.6 కోట్ల నిధులను మంజూరు చేసింది. కానీ పనులకు ఇప్పటి వరకు టెండర్లు పూర్తి కాలేదు. దీంతో రోడ్డు మరమ్మతులు ఎప్పుడో అంటు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## వంతెనపై రంధ్రం..

పెద్ద వాగు రోడ్డుపై కొత్తపల్లి శివారులో ఉన్న వంతెన ఆరు నెలల క్రితం పెద్ద రంధ్రం ఏర్పడింది. కాని ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. ఆ వంతెన గుండా ప్రయాణించకుండ పక్కన తాత్కలిక రోడ్డు ఏర్పాటు చేశారు. కానీ అందరు ఆ వంతెనపై నుంచే ప్రయాణిస్తున్నారు. ఎప్పుడు కూలుతుందో తెలియని వంతెనపై ప్రయణాలు సాగుతున్న అధికారులు పట్టించు కోవడం లేదు. వర్షాకాలం వస్తే వానాలకు వంతెన మరింత దెబ్బ తినే పరిస్థితి ఉంది. వేసవిలోనే వంతెన మరమ్మత్తులు చేపట్టాలని ప్రయాణీకులు కోరుతున్నారు.

## మరమ్మతులు చేపడుతాం..

రోడ్డు మరమ్మతు పనులు, వంతెన నిర్మాణ పనులు త్వరలోనే చేపడుతాం. పనులకు నిధులు మంజూరయ్యాయి. కానీ టెండర్ ప్రక్రియా పూర్తి కాలేదు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం.

– వినీత్, ఏఈఈ, ఆర్‌అండ్‌బీ, బాల్కొండ

# కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు మేలు





నాయకులను కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి.. కాంగ్రెస్‌లో చేరిన నాయకులు

- ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం
- బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

**బోధన్‌రూరల్:** కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ అన్నారు. మండలంలోని భూలక్ష్మీ క్యాంపు గ్రామంలో ఆదివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బిజ్జం వెంకటరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీలను త్వరలో పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నారు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.

**బోధన్‌టౌన్(బోధన్):** నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని గెలిపించుకుందామని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. పట్టణంలోని అంకు టవర్స్‌లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆదివారం ఆయన సమావేశం నిర్వహించారు. ముందుగా పార్టీలో చేరిన గ్రామాభివృద్ధి అధ్యక్షుడు బాగయ్య యాదవ్(బాగారెడ్డి)తో పాటు సాయిబాబా గౌడ్‌లకు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిజామాబాద్ పార్లమెంట్ సీటు గెలుపు కోసం ప్రతీ కార్యకర్త కృషి చేయాలని సూచించారు. ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, కౌన్సిలర్ శరత్ రెడ్డి, నాయకులు పులి శ్రీనివాస్, దాము, విష్ణు వర్ధన్‌రెడ్డి, పాషా మోయినొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

### ఓటర్ స్లిప్‌ల పంపిణీ

**రుద్రూర్:** కోటగిరి మండల కేంద్రంలో ఆదివారం బీఎల్‌వోలు ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు ఓటర్ స్లిప్‌లను పంపిణీ చేశారు. కోటగిరి సెక్టార్ ఆఫీసర్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో ఓటర్‌స్లిప్‌తో పాటు సి–విజిల్ కరపత్రం, ఓటర్ గైడ్ అందజేశారు.



## క్లుప్తంగా

### కాంగ్రెస్‌లో చేరిక



**రుద్రూర్:** కోటగిరి మండల కేంద్రానికి బీఆర్‌ఎస్ నాయకుడు మారుతి పటేల్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎంపీటీసీ, డీసీసీ కార్యదర్శి కొట్టం మనోహర్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ సర్పంచ్ బర్ల గంగారాం, జిల్లా మైనారిటి సెల్ కార్యదర్శి వహీద్, గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఆనంద్, సలీం తదితరులు పాల్గొన్నారు.



**రెంజల్(బోధన్):** కళ్యాపూర్ మాజీ సర్పంచ్ మైని మోహన్ ఆదివారం మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నాయకులు దనుంజయ్, ఒడ్డెక్క మోహన్, సాయినాథ్, బలరాం తదితరులు పాల్గొన్నారు.

### బీజేపీ శ్రేణుల ప్రచారం

**ఆర్మూర్‌టౌన్:** పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీ లో ఆదివారం బీజేపీ నాయకులు ఇంటింటికీ తిరు గుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా బీజేపీ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు యమాద్రి భాస్కర్ మాట్లాడుతూ.. నరేంద్రమోదీ అధికారంలో ఉంటే దేశ భవిష్యత్ బాగుటుందన్నారు. మోదీ చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ఎన్నికల్లో ఎంపీ అర్వింద్‌ను మరోసారి భారీ మోజార్టీతో గెలిపించాలని కోరారు. నేతలు కృష్ణగౌడ్, వివేకానంద్, విట్టల్, భాస్కర్, లింగోజీ, సుదర్శన్, బండారి శ్యాం పాల్గొన్నారు.

**ముప్కాల్ మండలంలో..**



**బాల్కొండ:** ముప్కాల్ మండలం నాగంపేట్ గ్రా మంలో ఆదివారం బీజేపీ శ్రేణులు ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర నాయ కుడు మల్లికార్జున్‌రెడ్డి మాట్లాడుతూ.. మూడోసారి కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల్లో అర్వింద్‌ను ఎంపీగా గెలిపించాలని కోరారు. నాయకులు నిమ్మల శ్రీనివాస్, సంతోష్‌రెడ్డి, ముస్కు నర్సయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### గడపగడపకు కాంగ్రెస్..



**బోధన్:** సాలూర మండలం హున్సా గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ నాయకులు గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ నేతలు ఇంటింటికీ తిరుగుతూ పార్టీ అభ్యర్థి జీవన్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు మందర్న రవి, నాయకులు చీల శంకర్, లక్ష్మణ్, పల్లె గంగారాం, అశోక్, శంకర్, శివకుమార్, దేవదానం, జోజయ్య, గడ్డం శ్రీను, చీల ప్రకాష్, ఈరయ్యప్ప, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సొంత గూటికి భరత్‌రాజ్ రెడ్డి

- నేడు కాంగ్రెస్‌లో చేరే అవకాశం

**డొంకేశ్వర్(ఆర్మూర్):** మండలంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. ఇప్పటికే మండలంలోని బీఆర్‌ఎస్‌కు చెందిన పలు గ్రామాల మాజీ సర్పంచులు, కీలక ప్రజాప్రతినిధులు కాంగ్రెస్‌లో చేరారు. ఇప్పుడు డొంకేశ్వర్ మండల కేంద్రానికి చెందిన మరో కీలక యువనేత కూడా పార్టీ మారేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. డొంకేశ్వర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్ బార్ల భరత్‌రాజ్ రెడ్డి బీఆర్‌ఎస్‌ను వీడి సొంతగూటి కాంగ్రెస్‌లోకి రావాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. సోమవారం సాయంత్రం మండల కేంద్రంలో జరిగే కాంగ్రెస్ కార్నర్ మీటింగ్‌లో పార్టీ అభ్యర్థి జీవన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరనున్నారని విశ్వసనీయ సమాచారం. భరత్‌రాజ్ రెడ్డి ప్రస్తుతం సొసైటీ చైర్మన్‌గా కొనసాగుతున్నారు.

### ఇండియా కూటమిని ఆదరించాలి

**నిజాబామాద్‌నాగరాం:** రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఇండియా కూటమిని ఆదరించి, కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను భారత్ జోడో అభియాన్ జాతీయ కన్వీనర్ యోగేంద్ర యాదవ్ కోరారు. జిల్లా కేంద్రంలోని న్యూ అంబేడ్కర్ భవన్‌లో ఆదివారం ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో 'పార్లమెంటు ఎన్నికలు– ఓటర్ల బాధ్యత' అనే అంశంపై ప్రసంగించారు. నిజామాబాద్‌లో ఇండియా కూటమి అభ్యర్థి గెలవబోతున్నాడని అన్నారు. నాయకులు కిరణ్, సుకుమార్ పాల్గొన్నారు.

# ప్రధాని మోదీతోనే దేశాభివృద్ధి

**పెర్కిట్(ఆర్మూర్):** ప్రధాని నరేంద్ర మోదీతోనే భారత దేశం అభివృద్ధి చెందుతుందని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి స్పష్టం చేశారు. ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిజామాబాద్ కేంద్రంగా పసుపు బోర్డు ఏర్పాటుకు కృషి చేసిన ఎంపీ అర్వింద్‌ను ఎన్నికల్లో మరోసారి గెలిపించాలని కోరారు. బీజేపీ చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. నాయకులు పల్లె గంగారెడ్డి, రాజేందర్, నరేష్‌చారి తదితరులు పాల్గొన్నారు.



అంకాపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

# మొరం ధరలకు రెక్కలు



వరద కాలువ నుంచి చేపడుతున్న మొరం తవ్వకాలు

- టిప్పర్ మొరం ధర రూ.3వేలు
- ప్రభుత్వానికి చెల్లించేది రూ.1200

**బాల్కొండ:** శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నుంచి నీటి సరఫరా చేసే వరద కాలువ మొరం ధరను అధికారులు పిరం చేశారు. దీంతో మొరం వ్యాపారులు వినియోగదారులకు టిప్పరు మొరంను రూ.3వేలకు తరలిస్తున్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ మిగులు జలాలను సద్వినియోగ పరుచుటకు నిర్మించిన వరద కాలువ తవ్వకాల్లో భారీగా మొరం వెళ్లింది. దీంతో గత కొంతకాలంగా వరద కాలువ మొరంను ప్రాజెక్ట్ అధికారుల అనుమతితో తరలిస్తున్నారు. గతేడాది వరకు వరద కాలువ ద్వారా మొరం తరలించాలంటే మొరం వ్యాపారులు టిప్పర్ మొరంకు రూ.500 ప్రభుత్వానికి చెల్లించేవారు. ప్రస్తుతం టిప్పర్ మొరంకు రూ.1200 చెల్లించాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

**ఎడ తెగని పంచాయతీ..**

శ్రీరాంసాగర్‌ప్రాజెక్ట్ వరద కాలువ నుంచి మొరం తవ్వకాల్లో గత కొంతకాలంగా తీవ్రమైన పోటీ నెలకొంది. వ్యాపారులు ఎక్కువ కావడంతో అధికార, ప్రతిపక్ష నాయకుల మధ్య తరుచూ పంచాయతీ కొనసాగుతుంది. అనుమతుల పేరుతో మొరంను అక్రమంగా తరలించుటకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. అధికారులు ప్రస్తుతం అనుమతులు కూడ ఇవ్వడం మానేశారు. దీంతో మొరం లభించడం లేదు. రెండు పార్టీ మధ్య జగడాలు మొరం దందాపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి.

**రోజుకు 20టిప్పర్లు..**

గతంలో మొరం తరలింపలో క్యూబిక్ మీటర్‌కు రూ.130 తీసుకున్నారు. తర్వాత ఒక్క రోజుకు రూ.5వేలు చెల్లిస్తే మొరం తరలించుటకు ప్రాజెక్ట్ అధికారులు అనుమతిచ్చారు. ప్రస్తుతం రోజుకు 20 టిప్పర్ల చొప్పున తరలించుకోవడానికి టిప్పర్‌కు రూ.1200 చొప్పున రూ.24వేలు చెల్లిస్తే ఒక్క రోజుకు అనుమతిస్తున్నారు. ప్రభుత్వం సీనరేజ్ ఫీజుతోపాటు, అనుమతి ఫీజు, మైనింగ్ ఫీజు వసూలు చేయడంతో ధరలు పెరిగిపోయాయి. ధరలు పెరగడంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం, పాలకులు స్పందించి మొరంకు ధరను తగ్గించేలా ప్రయత్నం చేయాలని వినియోగదారులు కోరుతున్నారు.

## అనుమతి ఫీజు ఉంది..

మొరం తవ్వకాలకు అనుమతి ఫీజు ప్రత్యేకంగా ఉంది. దీంతో పాటు ఇరిగేషన్ శాఖకు కూడ ఫీజు చెల్లించడం వలన ధరలు పెరిగాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే మొర తవ్వకాలకు అనుమతులు ఇస్తున్నాం. నిబంధనాల ప్రకారమే చలాన్ రూపంలో ప్రభుత్వానికి నగదు జమ చేస్తున్నాం.

– రామారావు, ఏఈఈ, ఎస్సారెస్పీ

### వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపన



**ఆర్మూర్‌టౌన్:** పట్టణంలోని మహాలక్ష్మీ మందిర ఆవరణలో ఆదివారం భూలక్ష్మీమాత విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. సర్వ సమాజ్ ప్రజా ఐక్య సమితి ఆధ్వర్యంలో భూలక్ష్మీ మాత అలయాన్ని నిర్మించగా, విగ్రహ ప్రతిష్ఠాపన చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సమాజ్ అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల రాజు, కర్తన్ దినేష్, సభ్యులు, సదర్లు పాల్గొన్నారు.

### ఘనంగా బోనాల పండుగ



**బోధన్‌రూరల్:** మండలంలోని పెగడపల్లి గ్రామంలో ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ముదిరాజ్ కులపెద్దలు, మహిళలు బోనాలతో ఊరేగింపు నిర్వహించి గ్రామదేవతలకు మొక్కులు చెల్లించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఆధ్యాత్మికం..

### నేడు శివాలయంలో ప్రత్యేక పూజలు

**ఆర్మూర్‌టౌన్:** పట్టణంలోని నవనాథ సిద్దులగుట్టపై గల శివాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఆలయ పరిసర ప్రాంతాల్లో పల్లకీసేవ ఉంటుందని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.



### మల్లన్నస్వామికి ప్రత్యేక పూజలు



**బాల్కొండ:** శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌లో ముంపునకు గురైన రత్నాపూర్ గ్రామంలోని మల్లన్న ఆలయంలో ఆదివారం జగిత్యాల్ జిల్లా రత్నాపూర్ గ్రామం నుంచి అనేక మంది భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మల్లన్న గుట్ట ముంపు నుంచి బయటపడటంతో ఆ గ్రామానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రాజెక్ట్‌లోగల గుట్టపై ఆలయం ఉంది. ఆ ఆలయం వరకు నీరు వెళ్లదు. కానీ గుట్ట చుట్టూరుగా నీరు చేరుతుంది.

### అఖండ హరినామ సప్తాహం ప్రారంభం

**బోధన్‌రూరల్:** మండలంలోని కల్దుర్కిలో అఖండ హరినామ సప్తాహం కార్యక్రమం ఆదివారం ప్రారంభించారు. గ్రామంలోని శ్రీరామ హనుమాన్ మందిరంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి అఖండ హరినామ సప్తహం ప్రారంభించి సంకీర్తనలు, భజనలతో హరి నామ పారాయణం చేశారు.

### గంగమ్మ తల్లి జాతర



**కమ్మర్‌పల్లి:** మండలంలోని బషీరాబాద్‌లో ఆదివారం గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో గంగమ్మ తల్లి జాతరోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా గ్రామం నుంచి ఉత్సవ విగ్రహాలను మహిళలు మంగళహారతులు, డప్పువాయిద్యాలతో వలగొడుగు ప్రదర్శిస్తూ కాడి చెరువు ఆలయం వరకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఉత్సవ విగ్రహాలను ఆలయం ఉంచి ప్రత్యేక పూజలు చేశారు.

## సంక్షిప్తం

### జర్నలిస్ట్ కాలనీలో స్వచ్ఛ భారత్



**ఆర్మూర్‌టౌన్:** పట్టణంలోని జర్నలిస్ట్ కాలనీలో ఆదివారం కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కింద స్వచ్ఛ కాలనీ–సమైక్య కాలనీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కాలనీలో పేరుకుపోయిన చెత్తను తొలగించారు. ఉపాధ్యక్షుడు సుంకె శ్రీనివాస్, కొక్కెర భూమన్న, కోశాధికారి సత్యనారాయణ గౌడ్, రాజు, రాజ్ కుమార్, ఎర్ర భూమయ్య, సాయినాథ్ పాల్గొన్నారు.

### విద్యా వెలుగు ప్రారంభం



**ఆర్మూర్‌టౌన్:** పట్టణంలోని విద్యా హైస్కూల్‌లో ఆదివారం రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో విద్యా వెలుగు అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రోటరి పాస్ట్ డిస్టిక్ గవర్నర్ హన్మంత్‌రెడ్డి మాట్లాడుతూ.. పోటీ పరీక్షలు రాసే అభ్యర్థులు చదువుకోవడానికి విద్యా హైస్కూల్‌లో మే 30వరకు అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్ని ఆర్మూర్‌తో పాటు పరిసర గ్రామాల్లోని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం అభ్యర్థులకు ఐడీ కార్డులను అందజేశారు. రోటరి ప్రతినిధులు విద్యా గోపి, తులసి, లక్ష్మీనారాయణ, ప్రవీణ్ పవార్, పద్మ మురళి, పుష్పకర్ రావు, కాంతి గంగారెడ్డి, సురేష్, గోనే దామోదర్, ఆనంద్ పాల్గొన్నారు.

### ఉపాధ్యాయుడికి సన్మానం



**బోధన్‌టౌన్(బోధన్):** పట్టణంలో ఆదివారం ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయుడు రాజేందర్ సింగ్‌ను మహారాణా ప్రతాప్ క్షత్రియ సంఘం బోధన్ ఆధ్వర్యంలో సన్మానించారు. సంఘ అధ్యక్షుడు దౌలత్‌సింగ్, పద్మాసింగ్ ఠాకూర్, రాజాబాబు ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు.

### బీమా చెక్కు అందజేత



**బాల్కొండ:** మండల కేంద్రానికి చెందిన పార్దే పోశెట్టి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో మృతుడి కుటుంబానికి బజాజ్ లైఫ్ ఇన్స్‌రెన్స్ కంపెనీ ద్వారా మంజూరైన సుమారు రూ.9లక్షల ప్రమాద బీమా చెక్కును కంపెనీ ప్రతినిధులు అందజేశారు. మేనేజర్ మోహన్, అంజయ్య, లింగాగౌడ్, సాగర్‌యాదవ్ పాల్గొన్నారు.

### డీఎస్పీ ఎంపీ అభ్యర్థి ప్రచారం

**జక్రాన్‌పల్లి:** మండలంలోని కొలిప్యాక్ గ్రామంలో ఆదివారం ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్పీ) ఎంపీ అభ్యర్థి సుమన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ ఎన్నికల ప్రతులను ఆవిష్కరించారు. నాయకులు మహిపాల్, ప్రేమ్, మహేష్, రమేష్, దాసరి రవి, కిరణ్, నరేష్ పాల్గొన్నారు.

## సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

| | |
|---|---|
| స్క్రీన్-1 – | మంజుమ్మల్ బాయ్స్ – 12.30<br>టిల్లు స్క్వేర్ – 3.35,<br>ది ఫ్యామిలీ స్టార్ – 6.35<br>కొంచెం హాట్కె (తెలుగు) – 10.00 |
| స్క్రీన్-2 – | టిల్లు స్క్వేర్ – 12.20, 6.45, 9.45<br>ది ఫ్యామిలీ స్టార్ – 3.20 |
| స్క్రీన్-3 – | రత్నం (తెలుగు)– 11.30, 2.45, 6.00, 9.15 |
| స్క్రీన్-4 – | మంజుమ్మల్ బాయ్స్ (తెలుగు)– 12.35, 3.30, 6.35, 9.30 |

### బీజేపీలో చేరిక



**ఎడపల్లి(బోధన్):** మండలంలోని జాన్కంపేటకు చెందిన బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి, ప్రస్తుత ఎంపీటీసీ మంద సంజీవ్ తన అనుచరులతో కలిసి బీజేపీలో చేరారు. ఎంపీ అర్వింద్, బోధన్ బీజేపీ నియోజకవర్గ నాయకులు మేడపాటి ప్రకాష్‌రెడ్డి, వడ్డీ మోహన్‌రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### శాకాహారంతో ఆరోగ్యం



**నవీపేట:** శాకాహార భోజనంతో ఆరోగ్యంతోపాటు అనేక లాభాలు ఉన్నాయని ధ్యాన పండితులు లలిత్ మోనాజీ దంపతులు వివరించా రు. మండలంలోని నారాయణ్‌పూర్ గ్రామంలో పిరమిడ్ స్పిరిచ్వల్ సొసైటీ మూవ్‌మెంట్ ఆఫ్ ఇండియా(పీఎస్ ఎస్ఎం) ఆధ్వర్యంలో ఆదివారం అహింసాయుత మహాకరణ మెగా శాఖాహార ర్యాలీ నిర్వహించారు. పీఎస్ఎస్ఎం ప్రతినిధులు సాయికృష్ణరెడ్డి, శరత్ చంద్ర, దయానంద్, అమరవాయి శ్రీనివాస్, ప్రేమ సాగర్ పాల్గొన్నారు.

## బీజేపీకి వ్యతిరేకంగా పోరాడాలి



**బోధన్:** కేంద్రంలో పదేళ్ల అధికారంలో ఉన్న బీజేపీ ఎన్నికల హామీలను నెరవేర్చకుండా ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తోందని, లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి వ్యతిరేకంగా పోరాడి, ఓడించాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ( ప్రజాపంథా) డివిజన్ సహయ కార్యదర్శి మల్లేష్ ప్రజలకు పిలుపునిచ్చారు. సాలూర మండలంలోని ఖాజాపూర్, తగ్గెల్లి గ్రామాల్లో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచార సమావేశంలో మాట్లాడారు. బీజేపీ పేదల సంక్షేమం కోసం పని చేసే పార్టీ కాదని, బడా కార్పొరేటర్లకు ప్రయోజనం కలిగించే వైఖరితో పని చేస్తోందని పేర్కొన్నారు. నాయకులు, ప్రజా సంఘాల సభ్యులు లక్ష్మణ్, గంగయ్య, మారుతి, గంగారాం, లచ్చారాం, లక్ష్మి బాయి, సరుబాయి పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 20764
90102 86628 (నిజామాబాద్)
94920 10949 (బోధన్, బాన్సువాడ)
95055 08389 (ఆర్మూర్)
Office mail : nzbadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
నిజామాబాద్ అర్బన్ & రూరల్ రాంనాథ్ : 7997958181
ఆర్మూర్ శివ : 9848956776
బాల్కొండ ప్రశాంత్ : 8919850800
బోధన్ కృష్ణ : 7997958178
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899